సిబ్బంది పాఠశాలను మార్చుకునేందుకు దరఖాస్తులు స్వీకరణ

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కోరుకున్న పాఠశాలకు మార్చుకునేందుకు దరఖాస్తూ చేసుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్య సంచాలకుల ఆదేశానుసారం ఈ నెల 6వ తేది నుండి 9వ తేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. పాఠశాలలు మార్చుకునే సిబ్బంది నిబంధనలు,మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకొని దరఖాసునత చేసుకోవాలని ఆమె సూచించారు.ఇతర కేజీబివి పాఠశాలలకు మారేందుకు సిబ్బంది ఒకే పాఠశాలలో మే 1 నాటికి రెండు సంవత్సరాలు పనిచేసి ఉండాలని ఆమె తెలిపారు.ఏదైన సమాచార నిమిత్తం జిసిడిఓ సంధ్యను సంప్రదించాల్సిందిగా డిఈఓ ఆ ప్రకటనలో తెలిపారు.

మద్యానికి బానిసై ఉరివేసుకొని డ్రైవర్ ఆత్మహత్య

ఘట్‌కేసర్, మే 4, ప్రభాతవార్త: మద్యం తాగి భార్యతో గొడవపడిన ఓడ్రైవర్ చీరతో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కే సర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..పోచారం మున్సిపల్ కార్యాలయం పక్క వీధిలో ఉంటున్న డ్రైవర్ మంత్రి రాము (32) మంగళవారం రాత్రి 10:30 గంటలకు మద్యం తాగి వచ్చి భార్య అనితతో గొడవ పడి ఆత్మహత్య చేసుకున్నాడు. 2008 సంవత్సరంలో అనితకు రాముకు వివాహం కాగా జెస్సికా (11), విక్కి (8)లు పిల్లలు ఉన్నారు. కాగా రాము నిత్యం మద్యం తాగి వచ్చి భార్య అనితను శారీరకంగా, మానసికంగా వేధించేవాడని తెలిపారు. ఈక్రమంలో మంగళవారం రాత్రి రాము మద్యం తాగి వచ్చి బూతుమాటలు తిడుతూ భార్య, పిల్లలను కొట్టాడు. రామును అదుపు చేసే ప్రయత్నంలో అనిత ఆగ్రహంతో భర్త తలపై నీటి చెంబుతో కొట్టగా రక్త గాయం అయ్యింది. దీంతో అనిత, పిల్లలు బయట కుర్చీగా రాము ఇంట్లో గదిలోకి వెళ్లి చీరతో ఉరివేసుకున్నాడు. గమనించిన అనిత కిందకు తీసి స్థానికుల సహాయంతో ఘట్‌కేసర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. ఈమేరకు మృతుని భార్య మంత్రి అనిత ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

గ్రేవ్ కేసులలో నేరస్థులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి

వికారాబాద్, మే 4, ప్రభాతవార్త:

ఎస్సీ,ఎస్టీ, పోక్సో,మర్డర్ తదితర గ్రేవ్ కేసులలో నేరస్థులకు శిక్ష పడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్, డీఎస్పీ స్థాయి పోలీసు అధికారులతో గ్రేవ్ కేసుల పైన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెండింగ్ కేసుల శాతాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో కేసుల వివరాలు నమోదు చేయాలని అన్నారు. పోలీస్ అధికారులు సిబ్బందితో పోలీస్ స్టేషన్‌లలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్‌బిడబలూ వారెంట్‌లు పెండింగ్‌లో పెట్టవద్దు, పాత పెండింగ్ వారెంట్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, పోక్సో, మర్డర్‌లు, మొదలగు గ్రేవ్ కేసులలో నేరస్థులకు శిక్ష పడే విదంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యమైన కేసులలో అధికారులు ఎప్పటికప్పుడు కోర్ట్ అధికారులకు సలహాలు, సూచనలు చేయాలి అన్నారు. ప్రజలలో సైబర్ కేసుల గురించి అవగాహన కల్గించాలని, జిల్లాలో సిసిటివిల సంఖ్యను పెంచుకోవాలని పేర్కొన్నారు. ఇది వరకు ఏర్పాటు చేసిన సిసిటివిలలో ఏమైనా పని చేయనట్లు ఉంటే వెంటనే వాటిని మరమత్తులు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్, పరిగి డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి, వికారాబాద్ డిఎస్పి సత్యనారాయణ, తాండూర్ డీఎస్పీ జి.శేఖర్ గౌడ్,సీఐ లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

హాజరైన పోలీసు అధికారులు

బ్రహ్మోత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలి

-నేడు స్వామి కళ్యాణం..మంత్రి మల్లారెడ్డి రాక

వెంకటాపూర్‌లో మాట్లాడుతున్న దేవాలయ ఉత్సవ కమిటీ నాయకులు

ఘట్‌కేసర్, మే 4, ప్రభాతవార్త:

వెంకటాపూర్‌లో ప్రారంభమైన శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఉదారి వేణుగోపాల్ కోరారు. గురువారం సాయంత్రం 5 గంటలకు సామూహిక విష్ణుసహస్రనామ పారాయణం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, దీక్షాధారణలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 5న ఉదయం 10:30 గంటలకు జరిగే శ్రీఅలమేలుమంగ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు విచ్చేస్తున్నారని చెప్పారు. ఈనెల 8వ తేదీ వరకు జరుగుతున్న స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులకు అవసరమైన చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం, పారిశుద్య చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆలయానికి దాతల సహకారంతో రంగులు వేసి, పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు యడవల్లి వినయ్‌శర్మ ఆధ్వర్యంలో ఉత్సవాల పూజలు జరుగుతాయని, ఈనెల 6, 7 తేదీలలో దేవాలయ ఆవరణలో కబడ్డీ క్రీడాపోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. 7వ తేదీ ఉదయం 7 గంటలకు స్వామి రథోత్సవం, 8న సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొనే దంపతులు రూ.1,116లు చెల్లించి రశీదు పొందాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో ఆలయ మాజీ చైర్మన్ నిరుడి అశోక్, వార్డుసభ్యులు నిరుడి హరీష్, నాయకులు నిరుడి శ్రీనివాస్, బుర్ర వెంకటేశ్‌గౌడ్, నిరుడి లింగం, మాజీ వార్డుసభ్యులు శివరాజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

..దేవాలయ ఈఓగా రమాదేవి నియామకం..

వెంకటాపూర్ శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఎ.రమాదేవి నియమితులయ్యారు. ఈమేరకు దేవాదాయశాఖ అదనపు కమీషనర్ జ్యోతి ఆమెను ఈఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత పది సంవత్సరాలుగా ఈఓగా విధులు నిర్వహిస్తున్న ఎల్.భాగ్యలక్ష్మిని ఇక్కడి నుంచి బదిలీ చేశారు. ఎదులాబాద్ శ్రీసీతారామచంద్రస్వామి ఈఓగా ఉన్న రమాదేవికి వెంకటాపూర్ శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అదనపు బాధ్యతలు అప్పగించారు. కమీషనర్ సూచన మేరకు గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు దాతల సహకారంతో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అన్నదాతకు అండగా సిఎం కెసిఆర్ ప్రభుత్వం

-చెగూరులో వరి,మొక్కజోన్న కేంద్రాన్ని ప్రారంభించిన జడ్పివైస్ చైర్మన్

చెగూరులో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్

నందిగామ మే4,ప్రభాతవార్త :

రాష్ట్రంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.బుధవారం నందిగామ మండలం చేగూరు పిఎసిఎస్ చైర్మన్ గోర్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో కార్యాలయం ప్రాంగణంలో వరి, మొక్కజోన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జడ్పివైస్ చైర్మన్ మాట్లాడుతూ...అన్నదాతకు అండగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బ్యాంకు సీఈఓ వెంకటయ్య,పద్మారావు,సర్పంచ్,మామిళ్ల సంతోష విఠల్,మాజీ చైర్మన్ మామిళ్ల విఠల్,సర్పంచ్‌లు గొవింద్ అశోక్,జట్ట కుమార్,బుయ్యనీ రజనీత వీరందర్ గౌడ్, డైరెక్టర్లు కొడిచెర్ల నర్సింహ్మా,బండి మల్లేష్,సాములయ్య,వార్డు సభ్యులు గుండాల శ్రీనివాస్,కుమ్మరి దెవప్ప,వడ్డే శ్రీను,పబ్బె శ్రీశైలం,నాయకులు ఎంకిర్యాల యాదగిరి,రైతులు,బిఆర్ఎస్ కార్యకర్తలు,పాల్గొన్నారు.

కొడంగల్ ఏఎంసీ నూతన పాలకవర్గం నియామకం

కొడంగల్,మే 4ప్రభాతవార్త

కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియామకానికి సంభందించి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి వ్యక్తిగత సహయకులు తెలిపారు.మార్కెట్ కమిటీ నూతన కమిటీ నియామకాలకు సంబంధించి చెర్మేన్‌గా బైరెడ్డి సుజాత,వైస్‌చెర్మన్‌గా ర్యాలపేట వాణీశ్రీ, సభ్యులుగా కోస్గీ మధుసుదన్‌రెడ్డి,ఎం.విజయ్‌కుమార్,గౌని రామకృష్ణారెడ్డి,నాయికోటి భానుప్రకాష్, ఎం.నాగరాణీ,మహ్మద్ ఫరీద్,పి.సోమనాధ్,బాకారం అరుణ్‌కుమార్,టి.లచ్చప్ప,ఆర్.వీరభద్రప్ప,ఎన్ఎం.శ్రీదేవి,అవుటి కౌసల్య,హస్నాబాద్ పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయ సహయ సంచాలకులు,కొడంగల్ మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డిలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు.రెండు ఏళ్ళ పాటు కొనసాగనున్న నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం త్వరలోనే ఉంటుందని ఆయన తెలిపారు.

స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమంలో పర్యటించిన ఎంపిడిఓ వత్సలదేవి

జగ్గంగూడ గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం సందర్భంగ మూడుచింతలపల్లి ఎంపిడిఓ కెఎల్ వత్సలదేవి, ఎంపిఓ, కార్యదర్శిలు,మహిళలతో కలిసి వర్యటించిన దృశ్యం

శామీర్‌పేట, మే 4, ప్రభాతవార్త

జగ్గంగూడ గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగ మూడుచింతలపల్లి మండల ఎంపిడిఓ కెఎల్ వత్సలదేవి సందర్శించి పరిశీలించారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామపంచాయతీ పరిధిలోని జగ్గంగూడ గ్రామ పంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంపై ఎంపిడిఓ సమీక్షించారు. ఆతరువాత గ్రామంలో ఎంపిఓ సునిత, పంచాయతీ కార్యదర్శిలు, పలువురితో కలిసి ఆమె పర్యటించారు. పరిశుభ్రత, పారిశుద్యం అమలుపై ఆమె అధికారులతో, కార్యదర్శిలతో, సిబ్బందితో ఆరా తీశారు. గ్రామంలోని వార్డులలో పర్యటించారు. గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు పారిశుద్యం అమలు చేయాలని, అదే విధంగ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని ఎంపిడిఓ వత్సలదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సునిత, పంచాయతీ కార్యదర్శిలు, సిబ్బంది, పలువురు మహిళలకు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణను

అరికట్టేందుకు చర్యలు

-ఒక్కో ఇసుక ట్రాక్టర్‌కు రూ.600 చెల్లిస్తే అనుమతులు

-మండల తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి

పెద్దేముల్, మే 4, ప్రభాతవార్త:

ఇసుక అక్రమ రవాణను అరికట్టెందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మండల తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒక్కో ట్రాక్టర్‌కు రూ.600 చెల్లిస్తే ఒక ట్రిప్పు ఇసుక రవాణ చేసుకునేందుకు అనుమతులు పత్రాలు అందజే స్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇట్టి అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఇసుక అక్రమ చేపడితే చర్యలు తప్పవని, అంతేగాకుండా వాహనాలను సీజ్‌చేసి జరిమానాలు విదిస్తామని హెచ్చరించారు.

హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్రకు ప్రజల నీరాజనం

-ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి

కడ్తాల్, మే 4 ప్రభాతవార్త :

ఏఐసిసి పిలుపు మేరకు కడ్తాల్ మండల కేంద్రంలో కడ్తాల్ మండల అధ్యక్షులు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో పిల్లిగుండ్లతండా, పెద్దిరెడ్డి చెరువు తండాలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర గడప గడపకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. పిల్లిగుండ్ల తండాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రియతమ నాయకులు భావి భారత ప్రధాని రాహుల్‌గాంధి దేశాన్ని ఐక్యం చేసేందుకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో పాదయాత్ర చేపట్టారని, జోడో యాత్ర ముగింపు సందర్భంగా ఆ యాత్రకు కొనసాగింపుగా రోజు రాష్ట్రమంతా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాహుల్‌గాంధి సందేశం గడప గడపకు చేరవేయడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. నేడు దేశంలో విద్వేషం, విభజన ప్రజల మధ్య చిచ్చురేపి అధికారం కోసం అడ్డదారులు తొక్కడం అత్యంత హేయమైన చర్య అని, అలాగే రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సమితి అవినీతి చేస్తూ, కుటుంబ పాలన చేస్తూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తెలంగాణ ఆకాంక్షలు నెరవేరకముందే జాతీయ పార్టీ పెట్టి మరోసారి సెంటిమెంట్‌తో రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు ఏకకాలంలో రెండు లక్షలు రుణ మాఫీ చేస్తామని, అర్హులైన ప్రజలందరికి ఇళ్లు కట్టుకోవడానికి 5 లక్షలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే సిలిండర్ గ్యాస్ ధర కేవలం రూ. 500లకే అందిస్తామని అన్నారు. ఇవే కాకుండా మరెన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తామని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ఈసారి అధికారంలోకి తీసుకుని వచ్చి సోనియమ్మ రుణం తీర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి బిక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, తల కొండపల్లి మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జాంగీర్‌బాబా, సర్పంచ్‌లు సేవ్య బాబాజీ, శంకర్, పాండునాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హీరాసింగ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు శబ్బుద్దిన్, కడ్తాల్ గ్రామ అధ్యక్షులు భానుకిరణ్, నాయకులు లక్ష్మయ్య,రామకృష్ణ,యాదయ్య, బాలరాజు, క్యామశేఖర్, శ్రీను, క్యామ రాజేష్, ఇమ్రాన్‌బాబా, తులసీరామ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, భరత్ యాదవ్,రమేష్, భీమ్‌నాయక్, నాజ్యానాయక్, సక్రునాయక్, తండా ప్రజలు, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరించాలి

-ఇంచార్జీ కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని సేకరించాలని జిల్లా ఇన్‌చార్జీ కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం వరిధాన్యం సేకరణపై సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఇంచార్జీ కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా 127 వరి సేకరణ కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు.వరి సేకరణ కేంద్రాల్లో ఇన్‌చార్జీలుగా ఉన్న అధికారులు రైతుల పట్ల ఎలాంటి నర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు వరి ధాన్యం సేకరణ కేంద్రాలను క్షేత్రస్థాయిలో వెళ్లి పర్యవేక్షించాలని ఆయన తెలిపారు.వరి ధాన్యం సేకరణ కేంద్రాల నుండి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.వరి సేకరణ కేంద్రాల వద్ద టార్పలిన్ ,తేమ యంత్రాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.జిల్లాలో వరి సేకరణ కేంద్రాలకు అవసరమయ్యే గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించినా బాధ్యతారహితంగా ఉన్న అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్ ,జిల్లా మేనేజర్ విమల,డిఆర్‌డిఓ కృష్ణన్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్,జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి,డిసిఎంఎస్ అధికారి పాండురంగం,డిసివో ఏలోలు పాల్గొన్నారు.

రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టరాదు

-ఎస్ఐ శంకర్

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శంకర్

బొంరాస్‌పేట్,మే4,ప్రభాతవార్త :

రైతులు ఎవ్వరు కూడా రోడ్లపై ధాన్యంను అరబెట్టరాదని బొంరాస్‌పేట్ ఎస్ఐ శంకర్ రైతులకు సూచించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యంను రోడ్ల పై అరబెట్టడంగాని,నిల్వచేయడం చేయరాదని అన్నారు. రోడ్లపై ధాన్యంను అరబెట్టడం వలన రాత్రి సమయలలో ఎక్కువగా రోడ్డుప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతాయని అన్నారు.కాబట్టి ప్రమాదాలకు కారణం అయన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి

-ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

కొడంగల్,మే 4ప్రభాతవార్త

కొడంగల్ మున్సిపల్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయనున్నట్లు మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు.మున్సిపల్ అభివృద్ధి పనులకు సంభందించి గురువారం స్థానిక పశువైద్యశాల సమావేశపు హాల్‌లో మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అద్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పురపాలక సంఘం పరిధిలోని ప్రతివార్డు అభివృద్ధికి రూ.10లక్షలు,మెర్జిడ్ వార్డులకు అదనంగా రూ.4లక్షలు,కోఅప్షన్ సభ్యులకు రూ.4లక్షలు చోప్పు వార్డుల అభివృద్ధి పనులకు బడ్జెట్ కేటాయించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు.అలాగే పురపాలక సంఘం కొడంగల్ పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంభందించిన సీసీ చార్జీలు చెల్లించేందుకు అవసరమైయ్యే అంచన బిల్లు రూ.40లక్షలు బడ్జెట్ కేటాయించేందుకు సభ్యులు ఆమోదం తెలిపారు.అలాగే వీధి దీపాల బిల్లు అంచనా రూ.15లక్షలు ఎనర్జీ ఎఫిసియోన్సీ సర్వీసెస్ లిమిటెడ్(ఈఈఎస్ఎల్)కు చెల్లించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాలలో అవుట్ సోర్సింగ్ పద్దతిన విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వేతనాలు 2023-24 ఆర్థిక సంత్సరానికి గాను అంచన రూ.1.60కోట్లు చెల్లించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.అలాగే ఇతరాత్ర అభివృద్ధి పనులపై కౌన్సిల్‌లో సభ్యులు చర్చించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్, కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్ ,వెంకట్‌రెడ్డి,శ్రీలతాయాదవ్, సాయిప్రసన్న, శంకర్‌నాయక్,ప్రభాకర్‌గౌడ్,సులోచన,రహెత్‌బేగం,రమేష్,మున్సిపల్ కోఅప్షన్ సభ్యులు మునీర్‌లతో పాటు మున్సిపల్ అధికారులు భరత్,నరేష్,నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్

కుక్కల్లా మొరగొద్దు...మొదటగా అభివృద్ధి చూడండి

- కాంగ్రెస్, బీజేపీలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరిన కాంగ్రెస్ నాయకులు
- కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఆశన్నగౌడ్, సర్పంచులు రాఘవేందర్‌గౌడ్, కిష్టయ్య, ఉప సర్పంచులు తదితరులు చేరిక

షాద్‌నగర్, మే 4, (ప్రభాతవార్త) : 9 సంవత్సరాల క్రితం తెలంగాణ ఏర్పాడితే తెలంగాణ ఆగమైపోతుందని, నీళ్లు, నిధులు, నియామకాలు ఉండవని, నక్సలైట్లు, ముస్లీంలు రాజ్యమేలుతారని ఆనాడు అవహేళనగా మాట్లాడిన కూతలకు నేడు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధితో సమాధానం చెబుతున్నారని, దేశానికే ఆయన పాలన నిదర్శనంగా నిలస్తుందని పక్కారాష్ట్రాల నాయకులు కేసీఆర్ పాలన కోరుకుంటుంటే మన రాష్ట్రంలోని కాంగ్రెస్, బీజేపీలకు కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులు కనిపించడం లేదని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కుక్కల్లా మొరగడం కాదు మొదటగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి చూడాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తనదైన శైలిలో కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులపై విరుచుపడ్డారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఆశన్నగౌడ్, దేవునిపల్లి సర్పంచి రాఘవేందర్‌గౌడ్, ఎల్లంపల్లి సర్పంచి కిష్టయ్యల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సుమారు 500 మంది నాయకులు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటుకు మొదట ఎంతో వివక్షత చూపించిన కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యేలు నేడు కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ముక్కున వేలేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలను ఎమ్మెల్యే తనదైనా శైలిలో తిప్పికొట్టారు. అభివృద్ధి పనులను చూసి మాట్లాడటం మరిచిన ప్రతిపక్షాలు బజారు కుక్కల్లా మొరుగుతున్నారని, నిరుద్యోగ దీక్షలపై బండిసంజయ్, రేవంత్‌రెడ్డి చేస్తునన ఆరోపణలకు అర్థం లేదని ఆయన అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న భారతీ జనతా పార్టీ, కాంగ్రెస్ పాలిత ప్రాంతాలైన రాష్ట్రాల్లో ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీజేపీ, కాంగ్రెస్‌లు లెక్క చెప్పాలని ఆయన ప్రశ్నించారు.నియోజకవర్గానికి 1800 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరయ్యాయని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీల్లో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని

వెల్జాల్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

తలకొండపల్లి మే4,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో వ్యవసాయ కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో వైస్ చైర్మన్ కున రవి,జడ్పి కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్‌లతో కలిసి బిఆర్ఎస్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శరత్ కుమార్,వార్డు సభ్యులు విజయ్ కుమార్,శ్రీరామ్, జంగయ్య, పెంటయ్య గౌడ్,అంజిరెడ్డి,నాయకులు నర్సి రెడ్డి,చంద్రయ్య,శ్రీనివాస్ రెడ్డి,రాజు, అంజయ్య గౌడ్,శ్రీకాంత్,సుదర్శన్ రెడ్డి,శ్రీను,రాజేందర్ రెడ్డి,అంజి, శ్రీనివాస్ రెడ్డి ,నాగేష్,శ్రీను,రవి,తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో వేసవి శిక్షణ శిబిరం

సమావేవంలో మాట్లాడుతున్న ఎంపిపి నిర్మలనశ్రీశైలంగౌడ్

తలకొండపల్లి మే4,ప్రభాతవార్త :

తలకొండపల్లి పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శృతిలయ కల్చర్ అకాడమీ అధ్యక్షుడు చిత్తరంజన్ దాస్ అధ్యక్షతన వేసవి శిక్షణ శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్, సర్పంచ్ లలిత జ్యోతయ్య,సంఘ సేవకులు పాపిశెట్టి రాములు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ....విద్యార్థుల విద్యా అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న శృతిలయ కల్చర్ అకాడమీ సేవలు ప్రశంసనీయమని అన్నారు. వేసవి శిక్షణ పొందుతుననన విద్యార్థులు చదువుతోపాటు జీవిత నైపుణ్యాలు మరియు నైతిక విలువలు ఆటపాటలతో విద్యార్థులకు పలు అంశాలపైన శిక్షణ ఇస్తున్నటువంటి శృతిలయ కల్చర్ అకాడమీని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్,రఘురాములు,అకాడమీ సలహదారులు తిరుపతి గౌడ్,అకాడమీ ఇన్‌చార్జీ శేఖర్,శ్వేత విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్జాల్ గ్రామంలో నరసింహ స్వామి జయంతి

తలకొండపల్లి మే4,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నరసింహ స్వామి జయంతిని పురస్కరించుకొని గురువారం ఆలయ ప్రధాన అర్చకులు యాదగిరి నర్సింహశర్మ, ఆలయ ధర్మాణకర్త శ్రీనివాస మూర్తి మరియు వేద పండితులతో స్వామి వారికి అభిషేకం,పుష్పార్చన,స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ కూన రవి,ఎంపిటిసి అంబాజీ,నాయకులు వెంకట్ రెడ్డి,విజయ్ కుమార్,అశోక్, శ్రీరామ్, నర్సి రెడ్డి,శ్రీను,నర్సింహ,కృష్ణయ్య,సత్యం గౌడ్,రవి చారి,చెన్నయ్య, అంజి రెడ్డి,ఆంజనేయులు,సుల్తాన్,గ్రామపెద్దలు ,తదితరులు పాల్గొన్నారు.

యాద్గార్‌పల్లిలో గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ

యాద్గార్‌పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవనానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు

కీసర,మే4,ప్రభాతవార్తః

యాద్గార్‌పల్లి గ్రామ పంచాయతీ నూతన భవనానికి సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు ఆధ్వర్యంలో గురువారం భూమిపూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం శిధిలావస్థలో ఉన్నందున దానిని కూల్చివేయడం జరిగిందన్నారు.దాని స్థానంలో నూతన భవనాన్ని నిర్మించడానికి దాత సర్పంచ్ అభ్యర్థన మేరకు హైదరాబాద్ నివాసి బైరెడ్డి కోటిరెడ్డి ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.అతి తక్కువ కాలంలోనే నూతన పంచాయతీ భవనాన్ని నిర్మించి ఇస్తానని తెలుపడం జరిగిందన్నారు.దీంతో సర్పంచ్,గ్రామస్థులు ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లేష్, ఎంపిటిసి జూపల్లి వెంకటేష్,కో ఆప్షన్ సభ్యులు బషారత్ అలీ,వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు,మాజీ ఎంపిటిసిలు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చెరువుల వద్దకు పిల్లలు వెళ్లకుండా చూడాలి

-కొనసాగుతున్న గాలింపు..లభ్యం కాని బాలుడి శవం

ఘట్‌కేసర్, మే 4, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని మంగళోనికుంట చెరువులో గల్లంతైన బాలుడి శవం ఇంకా లభించలేదు. చెరువులో మునిగిపోయిన విద్యార్థి సంతోష్ (12) మృతదేహం కోసం గత రెండు రోజులుగా జిహెచ్ఎంసీ డిఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీస్, మున్సిపల్ సిబ్బంది చెరువులో గాలింపు జరుపుతున్నారు. గురువారం రాత్రి వరకూ బాలుడి ఆచూకి లభించకపోవడంతో అధికారులు, సిబ్బంది ఏమి చేయలేని స్థితిలో వెళ్లిపోయారు. గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాదవ్, స్థానిక కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియాలు మంగళోనికుంట వద్దకు చేరుకొని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వేసవికాలంలో చల్లదనం ఈత కోసం పిల్లలు చెరువుల వద్దకు రాకుండా తల్లిద ండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. చెరువులో మునిగి రెండు రోజులు గడుస్తున్నా బాలుడి శవం లభ్యం కాకపోవడంతో శుక్రవారం ఉదయం గజ ఈత గాళ్లను రంగంలోకి దించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, ఎస్ఐ అశోక్‌లు గాలింపు చర్యలను పర్యవేస్తున్నారు.

కొండాపూర్‌లో మంగళోనికుంట వద్ద ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనిజంగయ్యయాదవ్, కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, ఎస్ఐ అశోకేతేజ

జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలి

-టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్దన్‌రెడ్డి

-సమస్యను టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్తా

-జిల్లా కలెక్టరేట్ ముందు 7వ రోజు కొనసాగిన జెపిఎస్,ఓపిఎస్‌ల శాంతియుత నిరవధిక సమ్మె

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు సమ్మెలో పాల్గొంటున్న జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను కలిసి మద్దతు పలికిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్దన్‌రెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి,తదితరులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 4, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను(జెపిఎస్), ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు (ఓపిఎస్)లను రెగ్యులర్ చేయాలని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి,జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ సింగిరెడ్డి హరివర్దన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని టిపిసిసి అధ్యక్షులు, మల్కాజ్‌గిరి ఎంపి ఎ.రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళతానని, ప్రభుత్వంపై వత్తిడి తీసుకవచ్చేలా కాంగ్రెస్ పార్టీ అండగ ఉంటూ కృషి చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ మద్దతుగా పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు 7వ రోజున సమ్మెలో పాల్గొంటున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు ఆయన విచ్చేసి మద్దతు తెలిపి వారితో కలిసి బైఠాయించిన ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలోనూ జెపిఎస్,ఓపిఎస్‌ల సమస్యలను చర్చించినట్లు, జడ్పీచైర్మన్, జిల్లా కలెక్టర్‌ల దృష్టికి తీసుకవెళ్లినట్లు, ప్రభుత్వ దృష్టికి వెళ్లేలా డిమాండ్ చేయటం జరిగిందని హరివర్దన్‌రెడ్డి పేర్కొన్నారు. పనిచేసిన కాలాన్ని ప్రొబేషనరీ పీరియడ్‌లో భాగంగ పరిగణించాలని, రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగేళ్లు పూర్తి అయినా వారిని ప్రభుత్వం రెగ్యులర్ చేయటంలో నిర్లక్ష్యం చేయటం దారుణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగ జెపిఎస్‌లు,ఓపిఎస్‌లు సమ్మెలో పాల్గొంటున్నందున, మేడ్చల్ జిల్లా నుంచి సుమారు 33మంది వరకు సమ్మెలో పాల్గొంటున్నందుకు తమ మద్దతును హరివర్దన్‌రెడ్డి తెలియజేశారు. గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగ వారిని రెగ్యులర్ చేయాలని హరివర్దన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిలో పాల్గొన్న వారిలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొని సమ్మెలో పాల్గొంటున్న వారికి మద్దతు తెలిపారు. జిల్లాలో 61 గ్రామపంచాయతీలు ఉండగ వీరిలో 33మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. పలువురు జెపి,ఓపి కార్యదర్శులు పేర్కొంటూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకంగ ఉన్నందున ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన విధంగ రెగ్యులర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పలువురు మహిళా జెపిఎస్,ఓపిఎస్‌లు చేతులపై మెహందీ వేసుకుని తమ డిమాండ్లను నిరసనగా ప్రభుత్వానికి తెలియజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి: జడ్పీ చైర్మన్

ఘట్‌కేసర్ రూరల్, మే 4, ప్రభాతవార్త:

రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప సింగారంలో గురువారం వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జడ్పీ చైర్మన్ పాల్గొని కొబ్బరికొట్టి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ప్రతి యేటా మాదిరిగానే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి బాసీత్ మాట్లాడుతూ ఏ రకం వరి ధాన్యం క్వింటాలుకు 2060 రూపాయలు కాగా, సాధారణ రకం క్వింటాలుకు 2040 రూపాయలుగా రేటు రైతులకు ఇస్తుందని అన్నారు. ఈ సెంటర్ నుండి దాదాపు వెయ్యి టన్నుల వరకు వరి ధాన్యం రానున్నట్లు వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యవసాయ మార్కెట్టు వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, ఎంపీటీసీ మలిపెద్ది వెంకట్రామిరెడ్డి, సర్పంచులు వంగూరి శివశంకర్, కొంతం వెంకట్ రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్ గౌడ్, ఉప సర్పంచ్ అబేదా బేగం, వార్డు సభ్యులు మురళీకృష్ణ, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ప్రతాప సింగారంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేసిన జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి తదితరులు.

సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి : ఎంపిపి

దుబ్బాక, మే 4, ప్రభాతవార్త : ప్రాణాల్ని నిలిపే సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపిపి కొత్త పుష్పాలతకిషన్‌రెడ్డి అన్నారు. గురువారం ఎంపిపి కార్యాలయంలో సీపీఆర్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. సీపీఆర్‌పై అవగాహనఉంటే కార్డియాక్ అరెస్టును తగ్గించొచ్చని తెలిపారు. రక్త ప్రసరణ అగిపోకుండా ప్రాథమికంగా అ వ్యక్తిని కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సలీంమియా, ఎంపిడిఓ భాస్కరశర్మ, ఎస్ఐ బత్తుల మహేందర , బిసిడిఎస్ తిమ్మాపూర్, రామక్కపేట పిహెస్‌సిల మెడికల్ అఫీసర్లు హిమబిందు, భార్గవి, సీడీపీఓ చంద్రకళ, తిమ్మాపూర్, రామక్కపేట పిహెచ్‌సీల సిబ్బంది, హెచ్ఈవో రవీందర్, దయాకర్, భాస్కర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అలసత్వం వద్దు

దుబ్బాక, మే 4, ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు ఉండొద్దని..సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ గన్నె వనితభూంరెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని దుంలపల్లి 4,5వ వార్డులలో మెప్మా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అమె మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్‌రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందన్నారు. రైతు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అధికం సుగుణ, కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నాభిశిలా పండగకు రావాలని మంత్రికి ఆహ్వానం

కొండపాక, మే 4, ప్రభాతవార్త : కొనాయిపల్లిలో ఈ నెల 5వ తేది నుండి ప్రారంభమయ్యే నాభిశిలా(బొడ్రాయి) పండగా, నూతన పోచమ్మ మాతల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవానికి రావాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును హైదరాబాద్‌లో ఆయన స్వగృహంలో గురువారం గ్రామస్తులతో కలసి మాజీ సర్పంచ్ మిట్టపల్లి రుషి ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందించారు.

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత : దుర్గాప్రసాద్ స్వామీజీ

మిరుదొడ్డి, మే 4, ప్రభాతవార్త : దైవచింతనతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని అఖిలభారత హనుమన్ దీక్ష పీఠాధిపతి శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ అన్నారు.గురువారం మండలంలోని అరేపల్లి హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో అఖిలభారత హనుమాన్ దీక్ష సేవాసమితి అధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. హనుమత్ దీక్షతో మనిషిలో పరివర్తన వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో సాంకేతికత విప్లవం వచ్చిన తర్వాత చదువు ఉద్యోగం, వ్యాపారం పని ఒత్తిడి మానసిక ప్రశాంతత కరువైందన్నారు. ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని సనాతన హిందూ ధర్మ సిద్ధాంతతాలను అచార సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అన్నారు. అంతకు ముందు ఆలయంలో హనుమాన్ భక్తులు హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు స్వామివారి అధ్వర్యంలో గణపతి హోమం, రుద్రహోమం, మన్యుసూక్త హోమంతో పాటు ప్రత్యేక పూజల నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు విట్టాల రాజపున్నయ్యశర్మ, చంద్రశేఖర శర్మ, రమేష్ శర్మ, మాజీ సర్పంచ్ చిప్ప శివకుమార్, అర్జున్‌రావు, యాదన్‌రావు, నర్సింగరావు, పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించనుంది

చేవెళ్ల మే 4,ప్రభాతవార్త : గత 17 సంవత్సరాలుగా గ్లోబల్ నంబర్ వన్ టీవి బ్రాండ్ అయిన సామ్‌సంగ్ తన అల్ట్రా ప్రీమియం న్యూ క్యూ ఎల్ఈడి 8కె టివిలు మరియు న్యూ క్యూఎల్ఈడి 4కె టివిల యొక్క సరికొత్త తరం 50 అంగుళాల నుండి పరిమాణాలలో విడుదల చేసింది.98 అంగుళాలు ఉత్కృతభరితమైన చిత్ర నాణ్యత మరియు అద్భుతమైన డిజైన్‌తో పాటు ఈ సంవత్సరం లైనప్ మెరుగైన కనెక్టివిటీ,అధునాతన వ్యక్తిగతీకరణ,అంతిమ గేమింగ్ అనుభవం మరియు దాని ఉత్పత్తి జీవితచక్రం అంతటా కార్బన్ పాదముద్రను తగ్గించడం ద్వారా స్థిరత్వంపై దృష్టి సారిస్తుంది ఇది ఎప్పటికంటే ఎక్కువ అద్భుతం అనుభవాన్ని అందిస్తుంది.

ఘనంగా స్వయంభూ నరసింహస్వామి జయంతి

సిద్ధిపేట రూరల్, మే 4, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని నర్సాపూర్ గుండ్ల చెరువు పరిధిలోగల లక్ష్మీ రంగానాయక గుట్టపైన స్వయంభూగా వెలసిన లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గురువారం నరసింహ స్వామి జయంతి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్వామివార్లకు విశేషమైన అభిషేకాలు, పూజలు అలయ అర్చకులు చెన్నోజు రాములు ఘనంగా నిర్వహించారు.

రైతు సంఘం పోరాట ఫలితమే

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చేర్యాల, మే 4, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పోరాట ఫలితంగానే వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారని ఏఐకేఎస్ జిల్లా నాయకులు కత్తుల భాస్కర్‌రెడ్డి అన్నారు. వడ్లను రైతాంగం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి 20రోజులు గడుస్తున్నా పిఏసిఎస్,ఐకేసి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం కారణంగా వడ్లు తడిసి మొలకెత్తుతున్నాయని వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇటివల తహసీల్దారు కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి అనంతరం వినతి పత్రం సమర్పించామని ఈ పోరాట ఫలితంగానే మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని అన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

కొండపాక, మే 4, ప్రభాతవార్త : రైతులను ఆదుకోవడానికి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధర చేల్చించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. గురువారం కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం, బోబ్బాయిపల్లి, మేదినిపూర్ గ్రామాల్లో ఎంపిపి ర్యాగళ్ల సుగుణ, రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేవి రవీందర్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కే ంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను అశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్ మండల కో అర్డినేటర్ దుర్గయ్య, తహసీల్దార్ ఆశాజ్యోతి, ఎఒ ప్రియాదర్శిని, సర్పంచులు లక్ష్మి రాజయ్య, కొల శ్రీనివాస్, దశరథం, బచ్చలి మహిపాల్, కిరణ్ కుమార్‌చారి, ప్యాక్స్ వైస్‌చైర్మన్ అమరేందర్, ఎంపిటిసిలు విరుపాక ప్రణవి శ్రీనివాస్‌రెడ్డి, హరిత సంతోష్‌రెడ్డి, నాయకులు కర్ణాకర్, చరణ్, ఆత్మ కమిటీ చైర్మన్ ఉడేం కృష్ణారెడ్డి, కందూరి ఐలయ్య, ఇంద్ల కనకయ్య, శ్రీకాంత్‌రెడ్డి, కాసం నవీన్, ఆత్మ కమిటి డైరెక్టర్‌లు చిరంజీవి, రమేష్‌రెడ్డి, సున్నం భాస్కర్, తూం మహేందర్, రైతులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి సిఎం కెసిఆర్ తపన

కొండపాక, మే 4, ప్రభాతవార్త : మత్స్యకారుల అభివృద్ధి కోసమే సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం బోబ్బాయిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి వస్తుండగా కుకునూరుపల్లి లక్ష్మి చెరువులో చేపలు పడుతున్న మత్స్యకారులను చూసి అక్కడ కొంత సేపు అగి చేపలు పడుతున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యకారులను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడానికి సీఎం కేసీఆర్ ఐదు సంవత్సరాలుగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా కొంత వెసులుబాటు కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు.

ముగిసిన శ్రీలక్ష్మీనృసింహుని జయంతి మహోత్సవం

వర్ధల్, మే 4 (ప్రభాతవార్త): మండల పరిధిలోని నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహ స్వామి క్షేత్రంలో ఈనెల 1వ తేదీన ప్రారంభమైన స్వామివారి జయంతి మహోత్సవాలు 4వ తేదీ గురువారంతో వైభవంగా ముగిశాయి. ఇందులో భాగంగా గురువారం ఆలయంలో మూలమంత్ర హవనములు, మహా పూర్ణాహుతి, శతఘటాభిషేకము, నివేదన, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు నృసింహా విర్భావము నివేదన, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ జయంతి మహోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

6న మంత్రి క్యాంపు కార్యాలయంలో

హనుమాన్ భజన, భిక్ష కార్యక్రమం

సిద్ధిపేట రూరల్, మే 4, ప్రభాతవార్త : ప్రతి యేటా మంత్రి తన్నీరు హరీష్‌రావు స్వగృహంలో జరిగే హనుమాన్ మాలదారణ స్వాములకు నిర్వహించే భిక్షా కార్యక్రమంలో భాగంగా ఈనెల 6న మంత్రి హరీష్‌రావు అధ్వర్యంలో కా ర్యంపు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని బిఆర్ ఎస్ నాయకులు, హనుమాన్ మాలదారణ స్వాములు కొండం సంపత్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డిలు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ 6న మధ్యాహ్నం 12 గంటలకు స్వాముల భజన కార్యక్రమం అనంతరం భిక్షా నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని హనుమాన్ మాలదారణ స్వాములు అందరూ పాల్గొని భిక్షను స్వీకరించాలన్నారు.

ఎల్ఈడీ బల్బులు అందజేసిన మహేష్‌గుప్త

శివ్వంపేట, మే 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని చిన్నగొట్టిముక్కుల గ్రామానికి రూ. 25 వేల విలువగల ఎల్ఇడి బల్బులను జిల్లా పరిషత్ ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్ గుప్త అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మ వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, పోచాగౌడ్, పంబాల సంతోష్, జ్యోతి సింహం, కె. లక్ష్మీనారాయణ, నాయకులు షేక్ అలీ, ముద్దగల్ల రాజు, ఖదీర్, దొడ్లె అశోక్, గౌరీశంకర్, త్రినేష్‌గౌడ్, హరీష్, నజీర్, సలీం, తండావాసులు జగన్, గోపాల్, కిషన్ పాల్గొన్నారు.

ఒత్తిడిని తగ్గించేందుకు సహాయపడుతుంది

శామీర్‌పేట మే 4,ప్రభాతవార్త : వెల్‌నెస్ కంపెనీల్లో ఒకటి అయిన హిమాలయా వెల్‌నెస్ కంపెనీ,జీవితంలో చాలా విధాలుగా ఉండే ఒత్తిళ్లని సంభాళించడానికి సహజమైన దారులపై దృష్టి కేంద్రీకరిస్తూ,పరిష్కరించబడని ఒత్తిడి యొక్క ప్రభావం గురించి అవగాహన పెంచడానికి అబ్ ట్రైస్ నహి,డి-ట్రైస్ కీజియే ప్రచారాన్ని ప్రారంభించింది.సాధారణంగా అనిపించేవి లేదా తరచుగా గమనిం చకుండా పోయేవి స్వీయ ఒత్తిడిని ప్రేరేపించేవి అధునిక జీవితానికి దానివి దానికే ఉన్నాయి.కాని ఇది ఒకరి శరీరం,ఆలోచనలు,భావాలు,మరియు ప్రవర్తనని ప్రభావితం చేసే ఒత్తిడికి దారి తీస్తుంది.ఈ అంతర్ దృష్టిపైన నిర్మిస్తూ,ఈ ప్రచారం ఈ ప్రేరేపించే వాటిని వెలుగులోకి తీసుకువస్తాయి.ఒత్తిడికి ప్రశాంతతని తీసుకురావడానికి సహాయపడడంలో పోషించే పాత్రపైన నొక్కి చేపుతుంది

కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-డీసీసీ ఉపాధ్యక్షుడుగా పడాల రాములు నియకమం

-హత్ సేహత్ జోడోయాత్ర చేవెళ్ల ఇంచార్జి జోస్నారెడ్డి

డీసీసీ ఉపాధ్యక్షుడిగా పడాల రాములుకు నియమకపత్రంను అందజేస్తున్న హత్ సేహత్ జోడోయాత్ర చ

వెంకట్రావు పేట గ్రామంలో కంటి వెలుగు ప్రారంభం

తలకొండపల్లి మే4,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కెంచ హైమావతి రమేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ గాజుల అశోక్ ,తోట పాండు రంగయ్య,బిద్దుల విష్ణు,మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు,ఎంపిటిసి సరిత గణేష్ గుప్తా,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు,ఎస్ఎంసి చైర్మన్ రమేష్ రాములు,డాక్టర్లు ఏఎన్ఎం సునీత, ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డిని పరామర్శించిన జడ్పిటిసి వెంకటేష్

లక్ష్మారెడ్డిని పరామర్శిస్తున్న జడ్పిటిసి వెంకటేష్

తలకొండపల్లి మే4,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ హస్పిటల్‌కి వెళ్లి లక్ష్మారెడ్డిని పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి తన ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం చేశారు.

పద్మ నరసింహపై కేసు నమోదు చేయాలి

తలకొండపల్లి మే4,ప్రభాతవార్త : తలకొండపల్లికి చెందిన సీనియర్ నాయకులు ప్రజానేత తుమ్మ నరసింహపై పద్మ నరసింహ్మా అనే వ్యక్తిభూమి వివాదంలో కులం పేరుతో దూషించి చేయి చేసుకోవడంతో ఈ విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు రావుల శ్రీనివాసులు తలకొండపల్లి చేరుకుని తుమ్మ నరసింహను పరామర్శించి కొంతమంది తలకొండపల్లి మాల పెద్దలతో కలిసి పోలీస్ స్టేషన్ ఎస్సైకు ఫిర్యాదు చేశారు.దీంతో ఎస్సై సానూకులంగా స్పందించి నరసింహాను పిలిపించి ఖచ్చితంగా అట్రాసీటి కేసు నమోదు చేస్తామని మాట ఇచ్చారు. లేని పక్షంలో కుల సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమిస్తామని రావుల శ్రీనివాసులు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు వినతి పత్రం అంజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

కడ్తాల్, మే 4 ప్రభాతవార్త : పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట డివిజన్ స్థాయిలో కడ్తాల్, కందుకూరు, తలకొండ పల్లి, ఆమన్‌గల్, మహేశ్వరం మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని, వారి సమస్యల పరిష్కారం ఖచ్చితంగా జరుగుతుందని, తెరాస ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథంతో ఉందని అన్నారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి దశరథ్‌నాయక్, సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్త పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ధర్మసాయి మందిరం

-అన్న ప్రసాద వితరణ

ధర్మసాయి మందిరంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

శంషాబాద్ మే4,ప్రభాతవార్త : శంషాబాద్ పట్టణంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయం గురువారం భక్తులతో కిటకిటలాడింది.శంషాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాలతో పాటు దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు బాబా దర్శనాన్ని చేసుకుని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.ధర్మగిరి ఆలయ ఫౌండర్ ట్రస్టీ ధరణి మాత,ఆలయ ట్రస్టీ శివ సాయి దత్తు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.పంచపక్ష పరమాన్నాలతో భోజనాలు వడ్డించడం భక్తులు కడుపునిండా భోజనం చేసి అన్నదాతలను దీవించారు.ఆలయ ప్రాంగణంలో ప్రతి రోజు భక్తుల కోసం అన్నదాన వితరణ చేయడం జరుగుతుందని శివసాయి దత్త తెలిపారు.భక్తులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

వైభవంగా అభయాంజనేయస్వామి వార్షిక మహోత్సవం

ఆమనగల్లు, మే04, ప్రభాతవార్త:

ఆమనగల్లు పట్టణంలోని గంగా భవాని కాలనీలో కొలువుదీరిన అభయాంజనేయస్వామి ఆలయ 8వ వార్షిక మహోత్సవ కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. ఆలయంలో వార్షిక ప్రత్యేక పూజలు, భజనలు, కీర్తనలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. వార్షిక మహోత్సవ కార్యక్రమంతో ఆలయ పరిసరాలు భక్తులతో రద్దీగా దర్శనం ఇచ్చాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ నేతృత్వంలో వార్షిక మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి కావలసిన అన్ని వసతులతోపాటు ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. స్వామివారికి సుప్రభాతం, ధ్వజారోహణం, అభిషేకం వంటి ప్రత్యేక కార్యక్రమాలతో పరిసరల ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. కార్యక్రమంలో సంఘ సేవకులు పాపిశెట్టి రాము, ఉపాధ్యక్షుడు మస్న సత్యనారాయణ, సాయికుమార్, గుండు బాల్‌లింగం,భీమనపల్లి సుధాకర్, సత్తయ్య, అప్పం శివ, బిట్టి ఎల్లయ్య, మస్న గిరి, మస్న మురళీధర్(అప్పి) పెద్దయ్య, దువ్వ పరమేశ్, ఎంగలి ప్రసాద్, వి. సాయిలు, వెంకటేశ్, మస్న వెంకటయ్య, ఆకుల వినోద్, ఆకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు,

పైవేటు ఆసుపత్రి ఎదుట బాధితుల ఆందోళన

ఆమనగల్లు, మే4, ప్రభాతవార్త:

కడుపు నొప్పితో బాధపడుతున్న యువకుడు మరణానికి వైద్యులే కారణమంటూ గురువారం మృతుని కుటుంబీకులు, బంధువులు, గ్రామస్థులు కలిసి ప్రైవేటు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. మరణానికి కారణమైన వ్యక్తులను అరెస్టు చేయాలని, ఆసుపత్రి వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ యువకుడి మృతదేహాన్ని ఆసువత్రి ఎదుట పెట్టి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. చివరకు పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనకారులను నచ్చజెప్పడంతో ఆందోళన కారులు శాంతించగా మృతుని తండ్రి అశోక్‌రెడ్డి ఫిర్యాదు మేరకు ఆమనగల్లు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. వివరాలలోకి వెళితే... కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్థుల కథనం ప్రకారం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మాధు అశోక్‌రెడ్డి కుమారుడు మాధు నరేశ్‌రెడ్డి (25) కడుపు నొప్పితో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఈనెల 2న ఆమనగల్లు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు నరేశ్ అపెండెక్స్‌తో బాధపడుతున్నారని వెంటనే ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆదేరోజు రాత్రి ఆపరేషన్ మొదలు పెట్టగా నరేశ్ పరిస్థితి విషమంగా మారడంతో గుర్తించిన వైద్యులు వెంటనే హైదరాబాద్ తరలించి అక్కడ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ కూడా పరిస్థితి విషమంగానే ఉండగా, వెంటనే మరో ఆసుపత్రికి తరలించగా గురువారం తెల్లవారుజామున కన్నుమూశాడన్నారు. కాగా నరేశ్ మృతికి ఆమనగల్లు ప్రైవేటు ఆసుపత్రి వైద్యులే కారణమంటూ ఆసుపత్రి ఎదుట కుటుంబీకులు, బంధువులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సుందరయ్య, పోలీసు బృందం అక్కడకి చేరుకుని ఆందోళనకారులకు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా వారు ఘటనకు కారణమైన వ్యక్తులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనను మరింత ఉధృతం చేశారు. సిఐ జాల ఉపేందర్ వచ్చి మరోసారి ఆందోళనకారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో కాస్త శాంతించారు. ఆందోళనకారులు కొద్దిసేపు హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై భైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టడంతో రహదారిపై వాహనాలు బారులు తీరి నిలిచిపోయాయి. పోలీసులు మరోసారి సర్దిచెప్పడంతో ఆందోళనకారులు వెనక్కి తగ్గి పోయారు. చివరకు మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుందరయ్య తెలిపారు.

ఆసువత్రి ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులు

మంత్రి సబితారెడ్డి చొరవతో మహేశ్వరం నియోజకవర్గం అబివృద్ధి : జెడ్పిటిసి జంగారెడ్డి

కందుకూరు, మే 4, ప్రభాతవార్త:

మంత్రి సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాలలో ప్రగతి పధాన దూసుకుపోతుందని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. మంత్రి సబిత ఇంద్రా రెడ్డి ఒక విజన్‌ఉన్న నాయకురాలన్నారు. మంత్రి నాయకత్వంలో ఇప్పటివరకు వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కింద రూ 12563 కోట్ల నిదులు నియోజకవర్గానికి వచ్చాయన్నారు. ప్రధానంగా రైతుల సంక్షేమం తోపాటు పరిశ్రమల అభివృద్ధికి రోడ్ల అభివృద్ధికి ఉపాధి కల్పనకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. వాటితోపాటు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సభ్‌స్టేషన్‌ల ఏర్పాటు, తాగునీటిసరఫరాకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గం పరిధిలో అంతర్జాతీయ స్తాయి పరిశ్రమలు వస్తున్నాయని కందుకూరు మండలంతో పాటు దాని అనుబంధంగా ఉన్న కడ్తాల, యాచారం, మండలాల పరిదిలో ఏర్పాటు కానున్న హైద్రాబాద్ గ్రీన్ ఫార్మా సిటి ఏర్పాటు కోసం పెద్దమొత్తంలో భూసేకరణ కార్యక్రమం జరిగిందని అందులో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందించడం తోపాటు మంత్రి ప్రత్యేక చొరువతో హెచ్ఎండిఎ వారి నిబందనల ప్రకారం ఏర్పాటు చేసిన వెంచర్‌లో నివేశన స్తలాలను ప్రతి లబ్దిదారునికి అందజేయడం జరుగుతుందన్నారు. ఇదంతా మంత్రి సబితారెడ్డి ప్రత్యేక చొరవకు నిదర్శనమన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో కందుకూరు మండలంలో మంత్రి సహకారంతో జెడ్పిటిసిగా తనవంతు రూ నాలుగున్న కోట్లతొ వివిద అభివృద్ధి కార్యక్రాలను చేపట్టడం జరిగిందన్నారు.నియోజకవర్గం ప్రజల మన్ననలు పొందిన మంత్రి సబితారెడ్డి ప్రజలు అండగా ఉంటా రని రాబోయే రోజులలో ఈ ప్రాంతానికి మల్లి మంత్రిగా ఉంటు నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అగ్ర గామిగా నిలుపుతారని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చేర్మెన్ సురేందర్‌రెడ్డి, పిఎసి ఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, అయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రూ.25 కోట్ల విలువైన ప్రభుత్వ భూమికి ఎసరు

- కబ్జాకోరులకు వత్తాసు పలుకుతున్న మున్సిపాలిటీ అధికారులు
- మున్సిపల్ ప్రభుత్వ పది శాతం భూములు హాంఫట్
- హైకోర్టులో ప్రజావాజ్యం వేసిన తెలంగాణ లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్నారం నాగరాజు
- షాద్‌నగర్ మున్సిపల్ స్థలాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్

షాద్‌నగర్, మే 4, (ప్రభాతవార్త) :

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ప్రభుత్వ మున్సిపాలిటీ పరిధిలో గల 5శాతం, 10 శాతం భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని, షాద్‌నగర్ మున్సిపాలిటీలో కొందరు కబ్జాకోరులు బరి తెగించారని ప్రభుత్వ అధికారులు వారిచ్చే తాయిలాలకు ఆశపడి చర్యలు తీసుకోకుండా వదిలేశారని తెలంగాణ లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్నారం నాగరాజు తీవ్ర ఆరోపణలు చేశారు. గురువారం స్థానిక దేవిగ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో మన్నారం నాగరాజు, సమాచార హక్కు చట్టం సామాజిక నేత జంగయ్య, సభ్యులు డి.లక్ష్మణ్, విష్ణు, హరికృష్ణ తదితరులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మన్నారం నాగరాజు మాట్లాడుతూ... షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి ఏరియాలో ఉన్న బైపాస్ రహదారికి ఆనుకొని ఉన్న మున్సిపల్ స్థలం 3630 గజాల ప్రభుత్వ స్థలాన్ని కొందరు దర్జాగా అక్రమించుకున్నారని ఆయన విమర్శించారు. దాదాపు ఈ స్థలం విలువ 25 కోట్ల రూపాయల విలువ ఉంటుందని అన్నారు. సదరు భూముల విషయానికి సంబంధించి స్థానిక మున్సిపల్‌లో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు చేసుకుంటే ఆ పైలు లేదని కొందరు అధికారులు లిఖితపూర్వకంగా చెబుతుండటం సిగ్గుచేటని అన్నారు. గ్రామ పంచాయతీ ఉన్న సమయంలో చేసిన ఐదు శాతం భూములు అదేవిధంగా మున్సిపాలిటీ వచ్చాక జరిగిన 10 శాతం భూములన్ని ప్రస్తుతం కబ్జాలకు గురయ్యాయని వీటిపై మున్సిపల్ అధికారుల పర్యావేక్షణ కరువైందని అన్నారు. గత మున్సిపల్ కమిషనర్లు ఇతర అధికారులు కూడా ఇందులో అక్రమాలకు పాల్పడట్లు అనుమానాలు ఆయన వ్యక్తం చేశారు. గతంలో చటాన్‌పల్లి వద్ద ఉన్న స్థలానికి సంబంధించి అధికారులను నిలదీస్తే వాటి గురించి చెప్పిన అధికారులు ఆ తర్వాత దానిపై బేరసారాలు కొనసాగించినట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి సదరు అధికారులు రికార్డులను మొత్తం మాయం చేశారని ఆయన ఆరోపించారు. దీనిపై విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో విచారణ జరిపించి సదరు అధికారులపై చర్యలు కూడా చేపట్టాలని డిమాండ్ చేశారు. దీని వెనుక రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందా...? లేక ప్రజాప్రతినిధులు ఎవరైనా వెనుక ఉన్నారా...? అని ఆయన ప్రశ్నించారు. 25 కోట్ల విలువ చేసే భూమిపై హైకోర్టులో ప్రజావాజ్యం వేసినట్లు ఆయన మీడియాకు వివరించారు. హైకోర్టులో రిట్ పిటిషన్ నెంబర్ 12169/2023 ప్రకారం సీనియర్ న్యాయవాది బుచ్చిబాబు ఈ వాజ్యం దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. ఒక గ్రామ పంచాయతీ మున్సిపల్‌లో కలిసినప్పుడు గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులు అన్ని అధికారికి స్వాధీనం చేయాల్సి ఉంటుందని, ఆ రికార్డులు తీసుకున్న అధికారి పేరు కూడా ఇవ్వలేని పరిస్థితిలో మున్సిపాలిటీ ఉన్నట్లు హైకోర్టుకు నివేదించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ రూల్స్ ప్రకారం రికార్డు లేనప్పుడు సమాచారాన్ని పై అధికారులకు తెలియజేయాల్సిన అవసరం ఉంటుందని, మున్సిపల్ యాక్ట్ ప్రకారం సంబంధిత పైలు మాయమైతే సర్వీస్ రికార్డు ప్రకారం పోలీస్‌స్టేషన్‌లో మున్సిపల్ కమీషనర్ ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని కానీ ఇక్కడ మున్సిపల్ కమీషనర్ గతంలో పనిచేసిన వారు ఎవరు ఫిర్యాదు చేయకపోవడం అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ఇదే వ్యవహారంలో విచారణ జరిగితే అనేక భూములు అడ్డగోలుగా అన్యాక్రాంతం చేసినట్లు రూడీ అవుతుందని అన్నారు. ఐదు శాతం, పది శాతం భూములు మాయంతో పాటు నాలాలు, బఫర్ జోన్లు, గ్రామ కంటాలు కబ్జాలకు గురైతే వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు లేదా...? ప్రజాప్రతినిధులకు సోయ లేదా.... అని ఆయన ప్రశ్నించారు. హైకోర్టులో దాఖలు చేసిన ప్రజావాజ్యంలో నాగరాజు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటు షాద్‌నగర్ కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి అదేవిధంగా సదరు ప్రభుత్వ భూమిలో కబ్జా చేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల్లో స్థానిక వ్యాపారి ఆగిర్ అనీల్‌కుమార్, మామిడి జనార్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి తదితరులను బాధ్యులుగా చేస్తూ ఈ వాజ్యం దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. వాజ్యం స్వీకరించిన హైకోర్టు కబ్జాకు గురైన 3630 గజాల స్థలాన్ని విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆయన మీడియాకు వివరించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో పోలీస్‌స్టేషన్లలోనే పోలీసులు సివిల్ సెటిల్మెంట్లు దర్జాగా చేస్తున్నారని దీనిపై రాష్ట్ర డీజీపీకి లిఖితపూర్వక ఫిర్యాదు చేయబోతున్నట్లు మన్నారం నాగరాజు సంచలన ఆరోపణలు చేశారు. ఏ పోలీస్‌స్టేషన్ చూసిన సెటిల్మెంట్లమయమైందని సివిల్ తగాదాలను దర్జాగా సెటిల్మెంట్ చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఏ అధికారంతో పోలీసులు సివిల్ తగాదాలను సెటిల్ చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. చట్టాలను దర్జాగా ఉల్లంఘిస్తున్నారని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. అవసరమైతే ఉన్నతాధికారులతో పాటు న్యాయపోరాటం కూడా చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న ఈ సమస్యలపై వెంటనే తీర్చకపోతే షాద్‌నగర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి రాష్ట్ర సచివాలయానికి పాదయాత్ర చేసి అక్కడ ధర్నా చేపడుతామని హెచ్చరించారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలపై ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ప్రభుత్వం పీడీ కేసులు నమోదు చేస్తుందని షాద్‌నగర్‌లో కబ్జాకోరులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

విలేకరుల సమావేశంలో ఆధారాలు చూపిస్తు వివరిస్తున్న మన్నారం నాగరాజు, తదితరులు

విద్యార్థులకు కంపెనీలలో ప్లేస్‌మెంట్స్

కేపీఆర్ఐటీలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ ఈశ్వర్

ఘట్‌కేసర్, మే 4, ప్రభాతవార్త:

విద్యార్థులకు నాణ్యమైనవిద్యను అందిస్తూ ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేపీఆర్ఐటీ ప్రిన్సిపల్ డాక్టర్ డి.ఈశ్వర్ తెలిపారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను గురువారం ఆయన అభినందించారు. ఒమ్నీక్లౌడ్, లెగట్టో సంస్థలు నిర్వహించిన ఉద్యోగమేళాలో విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఉద్యోగమాంధ్యమం సమయంలో కూడా కళాశాల యాజమాన్యం ప్లేస్‌మెంట్ ద్వారా 3వ సంవత్సరం చదివే విద్యార్థులకు 4 నుంచి 8 లక్షల ప్యాకేజీలతో ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. విద్యార్థులు ఉన్నతమైన ప్యాకేజీలతో జాబ్స్ పొందడం పట్ల వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, వైస్‌చైర్మన్ ప్రశాంత్‌రెడ్డిలు ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ ఇలాంటి మరెన్నో అవకాశాలను విద్యార్థులకు కల్పించి మంచి స్థాయిలో స్థిరపడేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కళాశాల డైరక్టర్ కార్పొరేట్ రిలేషన్‌షిప్ మేనేజర్ కిరణ్ కుంచం, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు జనగాంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

పెద్దేముల్, మే 4, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలంలోని జనగాంలో శుక్రవారం(నేడు) శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. పల్లకి సేవా, ఊరెగింపు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం సందర్భంగా ఆలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. గురువారం రాత్రి నిర్వహిస్తున్న భజన కార్యక్రమాలలో ఆయా గ్రామాల భజన మండలి కమిటీలు పాల్గొనన్నట్లు చెప్పారు. స్వామి వారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేసారు.

గోదుమకుంట గ్రామంలో తడి,పొడి చెత్తపై అవగాహన

కీసర,మే4,ప్రభాతవార్త:

మండలంలోని గోదుమకుంట గ్రామంలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 సర్వేలో భాగంగా ప్రతి ఇంటి నుండి తప్పకుండా తడి చెత్త,పొడి చెత్తపై అవగాహన కల్పిస్తూ గ్రామ పంచాయతీ సిబ్బందికి ఇవ్వటానికి గాను ఇంటింటి అవగహన కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటిలో ఏర్పడిన తడి చెత్త,పొడి చెత్తను వేరు చేస్తూ చెత్త సేకరణ సిబ్బందికి అందిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఎంపిఒ నందకిషోర్,పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి,ఉపసర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి,ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్,వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్,చీర శేఖర్,చీర రజిత శ్రీ మహేష్,సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి,తాండూరి సంధ్య దశరథ,నాచారం పద్మ యాదగిరిగౌడ్,మంచాల స్వరూప పెంటయ్య,జంగం శివలింగం యాదవ్,కో ఆప్షన్ సభ్యులు,స్టాండిగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గోదుమకుంట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తడి,పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి, జడ్పీటీసి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి, జడ్పీటీసి, పిఎసిఎస్ చైర్మన్ తదితరులు

యాచారం, మే 4 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కొప్పు సుకన్యభాషా, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన యాచారం, మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారుల చేతుల్లో మోసపోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. కి ్వంటా ధాన్యానికి రూ. 2060 మద్దతు ధర చెల్లించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చందయ్య, యాచారం పీఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి కిషన్, ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్, జోగిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు స్వరూప శ్రీనివాస్, శశికళ, మల్లారెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు తలారి మల్లేష్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దళిత బంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

- మహాజన సోషలిస్టు పార్టీ

నిరసన ధర్నాలో పాల్గొన్న ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు

యాచారం, మే 4 ప్రభాతవార్త

దళిత బంధులో అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వెంటనే చర్యలు తీసుకోవాలని యాచారం మండల కేంద్రంలో మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని సిద్దపురం శ్రీకాంత్, మూలి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కొండాపురం కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఇంచార్జి పోతుగంటి కృష్ణ మాట్లాడుతూ అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చిట్టా బయట పెట్టి వారిని పార్టీ నుండి సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కందికంటి ఆనంద్, కంబాలపల్లి యాదయ్య, మసు ్క మహేందర్, మస్కు ఆనంద్, జైతారం వినోద్, జోగు వంశీ, విష్ణు తదితరులు పాల్గొ

అమెరికా వెళ్లిన ఎంపి రంజిత్ రెడ్డి దంపతులు

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అమెరికా వెళ్తున్న ఎంపి రంజిత్ రెడ్డి దంపతులు

శంషాబాద్ మే4,ప్రభాతవార్త : తన కొడుకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి అమెరికా వెళ్తున్నట్లు చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి తెలిపారు.పిల్లల ఎదగుదలను,వారు సాధించిన విజయాలను దగ్గర నుండి చూడటం కోసం తన సతిమణి సీతా రెడ్డితో కలిసి గురువారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి అమెరికాకు బయలుదేరి వెళ్లారు.తిరిగి ఈ 16వ తేదిన ఇండియా రానున్నట్లు ఆయన పత్రికా ప్రకటనలో వెల్లడించారు.చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు ఏదైనా అవసర నిమిత్తం తన కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

డ్రైవింగ్ లైసెన్సులు పంపిణీ

చౌడాపూర్ మే4,ప్రభాతవార్త :
మండల పరిధిలోని మందిపాల్ గ్రామానికి చెందిన సుగం శెట్టి మహేష్ కుమార్ తనవంతుగా అర్హత ఉన్న 15మంది పేద యువకులకు సొంత నిధులతో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లను అందించారు.మండల ఎస్సై ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఎస్సై గిరి మాట్లాడుతూ... యువకులకు లైసెన్స్‌లతో పాటు హెల్మెట్లు కూడా ధరించాలని, తమ ప్రాణాలను కాపాడుకుని కుటుంబాలకు అండగా ఉండాలన్నారు.అదేవిధంగా మహేష్‌ను అభినందించి లైసెన్స్ పొందిన యువకులకు హెల్మెట్లను కూడా అందించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మందిపాల్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

మదనపల్లి కొత్త తండా పంచాయతీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

మండల అధికారికి ఫిర్యాదు చేసిన పంచాయతీ సభ్యుల దృశ్యం

శంషాబాద్ మే4,ప్రభాతవార్త : శంషాబాద్ మండలంలోని మదనపల్లి కొత్త తండా గ్రామపంచాయతీలో జరుగుతున్న అవకతవకలను చర్చించడానికి ప్రత్యేక గ్రామపంచాయతీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పంచాయతీ సభ్యులు మండల అభివృద్ధి అధికారికి గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్ దేవా నాయక్ ,గ్రామ కార్యదర్శి కుమ్మక్కై ఎలాంటి నిర్మాణాలు లేనప్పటికి ఇంటి నంబర్లు మంజూరు చేస్తున్నారని వారు తెలిపారు.కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు సర్పంచ్,గ్రామ కార్యదర్శి కలిసి అక్రమంగా భూములు రిజిస్ట్రేషన్‌ను ప్రోత్సహిస్తున్నారని దీని ద్వారా అసలైన భూ యజమానులకు తీవ్ర నష్టం జరుగుతున్నదని పంచాయతీలో తీర్మానం చేయకుండా అనేకమందికి ఇంటికి నంబర్లు మంజూరు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.ఇలాంటి నిర్మాణాలు లేనప్పటికి కనీసం ఒక గది కూడా నిర్మించని భూముల్లో కూడా ఇంటి నంబర్లు కేటాయించి టాక్సు వసూల్ చేస్తున్నారని దీని వెనుక ఉన్న కుంభకోణాన్ని బయటకి తీయడానికి ప్రత్యేక పంచాయతీ సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని పంచాయతీ సభ్యులు లక్ష్మణ్,బదియా, బుజ్జీ,సునీత, వాలి, గాంగ్లి,తదితరులు డిమాండ్ చేశారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

-సినీ యాక్టర్ కొమరయ్య వెల్లడి

క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిని అందజేస్తున్న సినీ యాక్టర్ కొమరయ్య,కనకమామిడి మల్లారెడ్డి,కనకమామిడిశ్రీనివాస్‌రెడ్డి

చేవెళ్ల, మే 4, ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతా యువతలో దాగివున్న క్రీడా నైపుణ్యంనువెలికి తీసి, ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సినీ యాక్టర్ కొమరయ్య పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కెవిఆర్ గ్రౌండ్‌లో కనకమామిడి వెంకట్‌రెడ్డి, మాడి రంగారెడ్డిల గుర్తుగా గత నెల రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఫైనల్ జరిగింది.ముగింపు టోర్నమెంట్ చేవెళ్ల స్టైకర్స్,మొయినాబాద్ స్టార్స్ ఫైనల్‌మ్యాచ్‌లో మొదటి బహుమతి మొయినాబాద్ స్టార్స్‌కు లక్ష రూపాయలు ,షీల్డ్,రెండవ బహుమతిగా చేవెళ్ల స్టైకర్స్‌కు రూ.50 వేయిలు, షీల్డ్‌ను అందజేశారు. ఈ సందర్బంగాసినీ యాక్టర్ కొమరయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం మూలంగా స్నేహ సంబందాలు ఏర్పాడుతాయన్నారు. గ్రామాల్లో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారన్నారు. శారీరకదారుడ్యంతోపాటు మానసీకంగా ఎంతో ఉల్లాసంగా ఉంటారన్నారు. క్రీడల్లో క్రీడాకారులు గెలుపోటములులను సమానంగా తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాడివున్న నైపుణ్యంను వెలికితీసేందుకు క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామని కనకమామిడి మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కమకమామిడి తిరుపతిరెడ్డి, పెంజర్ల అనంతరెడ్డి, మల్గారి రఘుపతిరెడ్డి,జగదీశ్వర్‌రెడ్డి,బురాన్ విఠలయ్య,బండారు మల్లారెడ్డి,బిజెపి మండల కార్యదర్శి అనంతరెడ్డి, నిర్వహకులు బండారు శ్రీకాంత్‌రెడ్డి,దేవర అశ్విన్‌కుమార్‌రెడ్డి,బండారు వెంకట్‌రెడ్డి, పంశీదర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, నిరంజన్‌గౌడ్ పాల్గోన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : బిఎంఆర్

చౌడపూర్ మే4,ప్రభాతవార్త : మండల కేంద్రంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షికోత్సవ ఉత్సవాలలో డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ..లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు.వారితో పాటు జట్పిటిసి రాందాస్ నాయకులు నాగ రాజు, శివకుమార్, పాలనర్సింలు, నరేష్ స్వామి, కె.నర్సింహులు, మొగులయ్య, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి మీతో నేను

-విద్యుత్ శాఖ పనితీరుపై ఆగ్రహం
-పనితీరు ఇలాగే ఉంటే చర్యలు తప్పవు
-వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

ధారుర్ మే4,ప్రభాతవార్త :
సమ్యల పరిష్కారానికే మీతో నేను కార్యక్రమం చేపట్టినట్లు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు.మండల పరిధిలోని ధారుర్ గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మానగర్,లక్ష్మీనగర్ తండాలో పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ....గ్రామంలో ముఖ్యంగా విద్యుత్ సమస్య,మంచినీటి సమస్యల ఎదురవకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యుత్ శాఖ అధికారులు పని తీరు మార్చాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు ఎల్లవేళ అందుబాటులో ఉండాలన్నారు.ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ కచ్చితంగా ఇవ్వాలని,ప్రజలు ఎవ్వరు కూడా నల్లాలకు చెరలు తీయరాదని నల్లాలకు కచ్చితంగా ట్యాప్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సురక్షితమైన మిషన్ భగీరథ మంచినీటిని ప్రజలందరూ తాగాలని,అందుకు అధికారులు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రజలందరికి అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్, జడ్పిటిసి సుజాత,వేణుగోపాల్ రెడ్డి,ధారుర్ సర్పంచ్ చంద్రమౌళి,మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజయ్య,ప్రధాన కార్యదర్శి అంజయ్య,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటయ్య,పార్టీ నాయకులు,కార్యకర్తలు,అధికారులు ప్రజలు, పాల్గొన్నారు.

నూతన సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

గ్రామాల అభివృద్ధి మా లక్ష్యం
రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.ధారుర్ మండల పరిధిలోని అవుసుపల్లి 15లక్షలు,తిమ్మనగర్ 11లక్షల రూపాయలు,లక్ష్మినగర్ తండా 15లక్షలు,దికె తండా 10లక్షలు,స్టేషన్ ధారుర్ 15లక్షలు మరియు ధారూర్ మండల కేంద్రంలో 45లక్షల రూపాయల నిధులతో నూతన సిసి రోడ్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు ,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలి

చేవెళ్ల ఎంపిడిఓ కార్యలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెలో పాల్గోన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

-కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం

చేవెళ్ల, మే 4, ప్రభాతవార్త
జూనియర్ పంచాయతీ ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను ప్రభుత్వం వేంటనే పర్మినేంట్ చేయాలని కాంగ్రేస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెకు మద్దతుగా దర్నాలో పాల్గోని సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం మాట్లాడుతూ గతంలో సిఎం కెసిఆర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినేంట్ చేస్తామని హామి ఇచ్చి నేరవేర్చ డంలేదన్నారు. ఏడు రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెల చేస్తున్న ప్రభుత్వం స్పందించడంలేదన్నారు.ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. కార్యదర్శుల సమస్యలను తీర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, చేవెళ్ల సమన్వయ కమిటి అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి,చేవెళ్ల సర్పంచ్ బండారు ఆగిరెడ్డి,చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి,ముడిమ్యాల సహకార సంఘంచైర్మన్ ప్రతాప్‌రెడ్డి, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, పిసిసి కార్యదర్శి రాంరెడ్డి,పిసిసి కార్యదర్శి ఉదయమోహన్‌రెడ్డి, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి,చేవెళ్ల యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, పాడు యాదవ్,డిసిసి ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్,ఓబిసి సెట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు మద్దేల శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణలో మేధావులు,బహుజనులంత పాల్గొనాలి

-ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్‌వై.అశోక్
-ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేస్తున్న వైనం
-7న ఛలో గుండ్లపోచంపల్లి కార్యక్రమానికి ఆటపాటతో పిలుపు

శామీర్‌పేట, మే 4, ప్రభాతవార్త
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుండ్లపోచంపల్లిలో ఈ నెల 7వ తేదీన ఆవిష్కరణ కార్యక్రమం ఉన్నందున మేధావులు,కవులు,కళాకారులు, డప్పు కళాకారులు, బహుజనులు అందరు కూడ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ కళా మండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్ ప్రజలను ఆటపాటలతో చైతన్యం చేస్తూ కోరారు. ఈ నెల 7న ఛలో గుండ్లపోచంపల్లి కార్యక్రమానికి తరలివెళ్లటానికి ఆటపాటతో ఆయన పిలుపునిచ్చారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ నుంచి ఆటపాటలతో గుండ్లపోచంపల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన శ్రీకారం చుట్టారు. జిల్లాలోని వివిధ గ్రామాల ప్రజలను చైతన్యం చేయటానికి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు పెద్ద ఎత్తున తరలి వెళ్లటానికి ఆయన ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేస్తూ అందరిని ఉత్తేజపరుస్తూ చైతన్యం చేశారు. మేడ్చల్ మండలంలోని గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీ కేంద్రంలో సుమారు 25అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నందున జిల్లా నుంచి మేధావులు, బహుజనులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని, అట్టడుగు,బడుగు,బలహీనవర్గాలు,మైనార్టీ వర్గాలు అందరు కూడ పాల్గొనాలని ఆయన కోరారు. 7వ తేదీన ఆదివారం ఉదయం 10గంటలకు గుండ్లపోచంపల్లి కేంద్రంలోనే ఏర్పాటు జరుగుతున్నందున జిల్లా నుంచి భారీ సంఖ్యలో అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్.వై.అశోక్ పిలుపునిచ్చారు. ఆటపాట కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణను విజయవంతం చేయటానికి ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేస్తున్న ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, పాల్గొన్న పలువురు నాయకులు

రిలే నిరహర దీక్షలో పాల్గొన్న మండల సాధన సమితి సభ్యులు

తట్టెపల్లిని మండల కేంద్రంగా చేసేవరకు పోరాటం

-మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్

పెద్దేముల్, మే 4, ప్రభాతవార్త:
తట్టెపల్లిని మండల కేంద్రంగా చేసేవరకు తమ పోరాటం ఆగదని మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్ పేర్కొన్నారు. పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి చౌరాస్తాలో మండల సాధన సమితి సభ్యులు చేస్తున్న రిలే నిరహర దీక్ష గురువారంతో 28వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రభుకుమార్, యంపిటిసి శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ మండలానికి కావలసిన అన్ని అర్హతలున్న తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయడంలో ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అభివృద్ధిలో తట్టెపల్లి ప్రాంతం వెనుకబడి ఉందని, అందుకు స్థానిక ప్రజలు మండల కేంద్రంగా ప్రకటించాలని ముక్త కంఠంతో విన్నవిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు నిరహరదీక్షను విరమించే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి సభ్యులు రాములు, ఆకుల మైబుబ్, బక్కప్ప, జోగి లాలప్ప, అప్సర్, ఫయాజ్, ముబారక్, సోఫి పటేల్, ఇమ్రాన్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన నాయకులు.

బొంరాస్‌పేట్,మే4,ప్రభాతవార్త ;
ఎమ్మేల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆదేశానుసారం గురువారం నాడు బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మెట్లకుంట,బురాన్‌పూర్ తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతుబంధు అధ్యక్షులు మహేందర్‌రెడ్డి,నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర లభిస్తుందని,ధాన్యంను సరైన తేమశాతం వచ్చే విధంగా అరబేట్టి తీసుకురావాలన్నారు.ఏ గ్రేడ్ 2060,బి గ్రేడ్ 2020 రూపాయాల మద్దతు ధర లభిస్తుందని,దళారులను నమ్మి రైతులు ఎవ్వరు కూడా మోసపోవద్దన్నారు.వర్షలకు తడిసిన ధాన్యంను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవ్వరు కూడా అధైర్యపడొద్దని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి,పార్టీ అధ్యక్షులు యాదగిరి,బిసి సెల్ మండల అధ్యక్షులు రవిగౌడ్,తాలుక అధికారప్రతినిధి టీటీ రామునాయక్,సర్పంచ్ నారాయణ,ఎంపిటిసి శ్రావణ్‌గౌడ్,గ్రామ రైతుబంధు అధ్యక్షులు రమణరెడ్డి,ఐకేపి సిబ్బంది,మహిళసంఘం నాయకులు,రైతులు పాల్గోన్నారు.

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

-జడ్‌పిటిసి ధారాసింగ్

పెద్దేముల్, మే 4, ప్రభాతవార్త:
కర్ణాటక రాష్ట్రంలో మెజార్టీ సీట్లు కైవసం చేసుకొని కాంగ్రెస్‌పార్టీ జెండాను ఎగురవేస్తామని తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ప్రధానకార్యదర్శి, పెద్దేముల్ జడ్‌పిటిసి ధారాసింగ్ ధీమా వ్యక్తంచేశారు. గురువారం కర్ణాటక రాష్ట్రం చించోలి తాలుకాలోని సైదాపూర్, సెవ్యా నాయక్‌తాండా, ధన్‌సింగ్‌తాండా, బానసపూర్, చంపానాయక్‌తాండాలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సుభాష్ రాథోడ్ ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన పథకాలే ఆ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సుభాష్ రాథోడ్‌ను గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రథమ వార్షికోత్సవం

ప్రత్యేక పూజలు చేస్తున్న కౌన్సిలర్

శంకర్‌పల్లి, మే 4, ప్రభాతవార్త :
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో కౌన్సిలర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో బాయన్న గుడి ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శంకర్‌పల్లి మున్సిపల్ బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షు లు రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్, వార్డు అధ్యక్షులు పాండు, జంగం శేఖర్, చించల్‌పేట్ సర్పంచ్ కాలె శ్రీనివాస్, నాయకులు అనంత్‌రెడ్డి, అనంత్‌రాములు, నాయకులు పాల్గొన్నారు.

ఈఎంఆర్ఐ సంస్థ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలి

కీసర,మే4,ప్రభాతవార్తః
మేడ్చల్,మెదక్,సంగారెడ్డి జిల్లాలలో ఈఎంఆర్ఐ 102 సంస్థలో ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవడానికి ఈ నెల 6వ తేదీ నుండి ధరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని మేడ్చల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ జాన్ షాహిద్,జిల్లా సమన్వయ కర్త సతీష్‌కుమార్‌లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరఖాస్తు చేసుకోవాలని అనుకునే అభ్యర్థులు తమ ఓరిజినల్ సర్టిఫికెట్లు,ఒక జిరాక్స్ సెట్‌ను తీసుకురావాలని తెలిపారు.10వ తరగతి పాస్,23 నుండి 35 సంవత్సరాలు కలిగిఉండాలన్నారు.ఎల్ఎంవి కలిగి కనీసం మూడు సంవత్సరాల అనుభవం ఉండాలని తెలిపారు. ఇంటర్వ్యూ మేడ్చల్ ఎంపిడిఓ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇంకా పూర్తి వివరాలకు 9100799264 నంబరుకు సంప్రదించవచ్చని తెలిపారు.

ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, మే04, ప్రభాతవార్త:
పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్య భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ వైద్యశాలలను ఊహించని విధంగా బలోపేతం చేస్తుందని ఆయన కొనియాడారు. ఆమనగల్లు మండలం ఆకుతోట పల్లి గ్రామానికి చెందిన పర్వతాలు అనారోగ్యంతో బాధపడుతూ ఓప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నిట్టనారాయణ సహాయంతో ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ద్వారా ముఖ్య మంత్రి సహాయనిధికి ఆర్థిక సహాయం కోరుతూ దరఖాస్తు పెట్టుకోగా ప్రభుత్వం రూ. 36వేల రూపాయలు మంజూరు చేసింది. దీంతో గురువారం నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో బాధితునికి చెక్కును అందజేశారు. రాష్ట్రంలోని ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాకుండా స్థాయి పెంపును చేపట్టి ప్రజలకు ఉచితంగా మెరుగైన నాణ్యమైన వైద్యాన్ని అందిస్తుందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జయ ప్రకాష్ ఉన్నారు.

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



మున్సిపల్ వరిధిలోని 14వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర,మే4,ప్రభాతవార్తః
కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విజయవంతం చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులోని శ్రీ రాంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇతర కంటి సమస్యల అన్ని సేవలు ఉచితంగా అందిస్తారన్నారు.అవసరమున్న వారికి మందులు ఇస్తారన్నారు.తీవ్రమైన కంటి వ్యాధుల నివారణపై పౌరులకు అవగాహన కల్పిస్తారన్నారు.పేద,మధ్య తరగతి ప్రజలకు కంటి పరీక్షలు 100 రోజుల పాటు నిర్వహించి మందులు,కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్,శ్రీ రాంనగర్ కాలనీ అధ్యక్షులు రాఘవేందర్‌రావు, నాయకులు నర్సింహారెడ్డి,కొండల్‌రావు,రవి,కాలనీ వాసులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులందరూ హెల్మెట్ ధరించాలి

-యాలాల ఎస్ఐ అరవింద్

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ.అరవింద్

యాలాల మే4,ప్రభాతవార్త :
ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని యాలాల ఎస్ఐ అరవింద్ తెలిపారు.గురువారం యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.లక్ష్మీనారాయణపూర్ కోడంగల్ రోడ్డు మార్గంలో వచ్చే వాహనదారులను నిలిపి హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే చేకూరే ప్రయోజనాలను వివరించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకుంటే దుర్ఘటనలు జరిగినప్పుడు ప్రాణాలను కాపాడుకోవచ్చని ఎస్ఐ సూచించారు.అదేవిధంగా లైట్ వెహికీల్ వాహనదారులు సీటు బెల్ట పెట్టుకొని కార్లు నడపాలని అరవింద్ సూచించారు.వాహనాలు మితిమీరిన వేగంతో నడపవద్దన్నారు.మితిమీరిన వేగం ప్రమాదాలకు కారణమని గుర్తించుకోవాలన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

రెగ్యులరైజ్ చేయాలని అరచేతులతో వినూత్న నిరసన తెలుపుతున్న జేపిఎస్‌లు

పెద్దేముల్, మే 4, ప్రభాతవార్త:
హరితహారంలో తెలంగాణకు ఎన్నో అవార్డులు రావడానికి కృషిచేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని జేపిఎస్‌లు గోపాల్, మహేష్, స్నేహలత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దేముల్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జేపిఎస్‌లు చేపడుతున్న రిలే నిరహర దీక్ష గురువారంతో 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న జేపిఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జేపిఎస్‌ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేపిఎస్‌లు నర్సింహారెడ్డి, పరమేష్, ఆనంద్, చంద్రశేఖర్, క్రిష్ణ,రాజు, శ్రావన్, యశ్వంత్, సంజీవ్, హేమలత, సుశీల, వాణి,ఇంద్రజ, అరుణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

వివిధ అంశాలపై పోలీసు కళ